సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,26 జూలై 2024


# ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండండి

- కమిషనర్ భావన పిలుపు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భావితరాల భవిష్యత్‌కు, పర్యావరణానికి హాని కలిగే తక్కువ మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన పిలుపునిచ్చారు. స్థానిక 27వ డివిజన్ తిలక్ వీధిలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ర్యాలీని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నిషేధించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వీటికి దూరంగా ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. ఆ మేరకు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని కమిషనర్ కోరారు. నిషేధించిన, తక్కువ మందం కలిగిన క్యారీ బ్యాగులను వినియోగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో ప్రజలు కూడా వీటి వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్విచరణ్, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో...

# నిబంధనలకు పాతర

- యానాం టూ కాకినాడకి ఎంఎస్, డీజిల్ స్మగ్లింగ్
- బడా డీలర్ నకిలీ సర్టిఫికెట్ తో దోరాట!
- హెచ్‌పి బంకులో యానం డీజిల్.!
- ఓ సేల్స్ ఆఫీసర్ వేంకటేశ్వర మాయ!
- ఎపి డిఆర్ఐ కమిషనర్‌కి ఫిర్యాదులు..!
- పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు నిల్
- కొన్నిచోట్ల కొలతల్లో మోసాలని వినియోగదారులు గగ్గోలు
- ఇంధన సంస్థల తనిఖీలు అంతంతమాత్రమే
- ఫిర్యాదులు చేసేందుకు వీలు లేకుండా పెట్టని బాక్సులు

రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాలతో పెట్రోల్, డీజిల్ వాడకం ఎక్కువైపోతోంది. అందుకు అనుగుణంగా ఇంధన సంస్థలు విరివిగా పెట్రోల్ బంకులు మంజూరు చేస్తున్నాయి. అడుగడుగునా, పల్లె ప్రాంతాల్లో కూడా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనం నుంచి కారు వరకు ప్రతీ ఇంట్లో ఏదో ఒకటి తప్పనిసరైంది. ప్రతీ మనిషికి ఒక వాహనం లేకుండా లేదు. ఈ నేపథ్యంలో పెట్రోల్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. పెట్రోల్ బంకులు ప్రతీ ఏడాది పెరిగిపోతున్నప్పటికీ ప్రతీ బంకుల్లో విక్రయాలు కూడా జోరుగానే జరుగుతున్నాయి. అయితే భారీగా పెట్రోల్ బంకులు పెరుగుతుండగా నిబంధనలు మాత్రం పాటిచడం లేదు. నిర్వహణ అంతంతమాత్రంగానే చేస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో పెట్రోలు బంకు యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఇంధన సంస్థల సేల్స్ ఆఫీసర్లు పట్టించుకోవడం లేదు. కొందరు మరో అడుగు ముందుకేసి బంకుల్లో అక్రమాలు మొదలుపెట్టారు. యానాం డీజిల్‌తో పబ్లిక్‌గా వ్యాపారం చేస్తున్నారు. బ్రోజర్లతో దర్జాగా యానాం టు కాకినాడ రోడ్లపై తిరుగుతూ యానాం డీజిల్ అక్రమంగా తరలించి దొంగ వ్యాపారం సాగిస్తూ రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇందులో సేల్స్ ఆఫీసర్ల పాత్ర ఉంటుంది. డీలర్లు వారికి రోజు, వారం, నెల మామూళ్ళు ఇస్తుండటంతో వారి అక్రమాల్లో వీళ్ళు వాటాదారులుగా ఉంటున్నారు. ఓ హెచ్‌పి డీలర్ చేసే అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పటికైనా అక్రమ డీలర్లపై డిఆర్ఐ కొరడా ఝుళిపించి ప్రభుత్వ ఖజానాకు కన్నం పెట్టిన మొత్తం కక్కించాలని ప్రజలుకోరుతున్నారు. చమురు సంస్థలు బంకుల్లో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

యానాంలో విక్రయించడానికి, వినియోగించడానికి ఉద్దేశించిన పెట్రోలియం ఉత్పత్తులను కాకినాడ జిల్లాలో బ్లాక్‌మార్కెటింగ్ చేస్తున్నారు కొందరు బంకు డీలర్లు.. యానాం నుంచి ప్రత్యేక వాహనాల్లో యధేచ్ఛగా పెట్రోల్, డీజిల్‌ను లైసెన్స్‌డ్ వ్యాపారంగా తరలించి రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. తక్కువ ధరకి యానాంలో లభిస్తున్న డీజిల్, పెట్రోల్‌ను తీసుకువచ్చి, కాకినాడ జిల్లాలో అమ్ముతూ.. భారీగా ప్రభుత్వ ఖజానాకి గండి కొడుతూ ... స్మగ్లర్లు కోట్లు సంపాదిస్తున్నారు. ఓ బడా డీలర్ కలెక్టరేట్ అధికారులను మోసం చేసి లేని లెటర్ ఆఫ్ ఇండెంట్‌ను తయారు చేసి... నకిలీతో మోసం చేసినట్లు తెలుస్తోంది. ఓహెచ్‌పి డీలర్ చాలా అక్రమాలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారాలపై ఎపి డిఆర్ఐ కమిషనర్ నిఘా పెట్టి... టాక్స్ ఎగ్గొట్టి ప్రభుత్వ ఖజానాకు ఎంత కన్నం పెట్టారు... ఎన్ని కోట్లు దిగమింగారో బయటకు లాగి కక్కించే పనిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. అమ్మిన అమ్మకం అక్కడ ఉన్న ట్యాంకర్లు, బ్రోజర్‌లతో ఎన్ని ట్రిప్పులు తిరుగుతూ యానాం డీజిల్ తరలించి అమ్ముతున్నారు , యానాంలో ఎం ఎస్ , డీజిల్ వీరికి పోస్తున్నది ఏ డీలర్ అన్న విషయాలపై డిఆర్ఐ నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. పెట్రోల్ బంకుల్లో నిబంధనల పాతరపై సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## అనుమతి లేని ఫ్లెక్సీలు తొలగించండి

- సెప్టెంబర్ కల్లా ఫ్లెక్సీ ఫ్రీ సిటీ లక్ష్యం
- కమిషనర్ భావన ఆదేశం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అనుమతిలేనిఫ్లెక్సీలనుతక్షణమే తొలగించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక వెంకట్ నగర్‌లోని సురేష్ చికెన్ సెంటర్ నుంచి సాయిబాబా ఆలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ భావన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ నగరపాలక సంస్థ అనుమతి లేని ఫ్లెక్సీలు అన్నింటినీ తక్షణమేతొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు.అనుమతి లేని ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోల్డింగ్ లను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించడం ద్వారాసెప్టెంబర్ నాటికల్లా కాకినాడను 'ఫ్లెక్సీఫ్రీసిటీ'గాతీర్చిదిద్దేందుకుఅధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. నగర సుందరీకరణను దృష్టిలో ఉంచుకొని ఆయా వ్యాపార సంస్థలు నగరపాలకసంస్థకు సహకరించి అనుమతి లేని ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. అలా తొలగించని పక్షంలో నగరపాలక సంస్థ తరఫున తొలగించి వాటిని ఏర్పాటు చేసిన సంస్థలపై తగిన చర్యతీసుకుంటామనిఆమెపేర్కొన్నారు.

ఈ సందర్భంగా అనుమతి లేని ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, పలువురు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## మా గ్రామానికి పరిహారం అందించండి

- గుండాల గ్రామస్తులు

**ఎటపాక:మేజర్ న్యూస్:**మా గ్రామానికి భూ ప్యాకేజి, ఆర్&ఆర్ ప్యాకేజి, పునరావాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల గుండాల గ్రామంలోని ప్రజలు వర్ష కాలంలో సమయంలో అనేక ఇబ్బందులు పడుతుంటారు.గోదావరి వరదలు వస్తున్నాయి అంటే భయభ్రాంతులకు గురి కావాల్సిందే అని, గోదావరి నది 35 అడుగులు వస్తే మా గ్రామం చుట్టూ వరద నీరు ఉంటుందని, ఒక దీవి లాగా ఉంటుందని, వేరే గ్రామానికి వెళ్లాలంటే, పడవల సహాయంతో తప్ప బయటకు వెళ్లలేని స్థితి మా గ్రామానిది అని, మా గ్రామంలో సుమారు 200 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారు అని,వారిలో నిరు పేద కుటుంబాల వారు ఎక్కువ శాతం వున్నారు అని గుండాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం గోదావరి వరదల కారణంగా సుమారు రెండు నెలలపాటు జీవన ఉపాధి కోల్పోతున్నామని, దాంతోపాటు ఆస్తి నష్టం, పంట నష్టం కోల్పోతున్నామని వారు తెలిపారు. గతంలో కన్నా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి ఎక్కువ వరద నీరు వస్తుందని, పూర్వం నుంచి అంటే మా తాతల తండ్రుల నుంచి గుండాల గ్రామంలోనే నివసిస్తున్నామని, కానీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి వరద నీరు ఎక్కువ వస్తుందని, గోదావరి నది ఉప్పొంగుతుందంటేనే బయందోళనకు గురికావాల్సి వస్తుందని, 2022లో సుమారు ఒక్కొక్క కుటుంబం మూడు నుంచి నాలుగు లక్షల వరకు నష్టం కలిగిందని, ఎన్నో కుటుంబాలు రోడ్డులో పడ్డాయని, ఇంకా ఇబ్బందులు మేము పడలేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గుండాల గ్రామానికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, భూ ప్యాకేజీ ఇచ్చి పునరావసం కల్పించాలని రాసాల ప్రతాప్, రాచురి చంద్ర శేఖర్, నేర్రబోయిన సత్యనారాయణ, పల్లెల లక్ష్మణ్ బాబు, పల్లెల పాపారాయుడు, జెట్టి కృష్ణ, సూరబీ శ్రీకాంత్, యడ్ల వెంకటేశ్వర్లు, మొద్దుల మంగరావు, రాసాల అప్పయ్య, భాస్కర్‌రావు, దశరథ రామయ్య, పల్లెల నరసింహరావు, గ్రామస్తులు పత్రికాముఖంగా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కొమరగిరిపట్నం గ్రామపంచాయితీలో శానిటేషన్

**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అల్లవరం మండలం కొమర గిరిపట్నం గ్రామపంచాయితీ పరిధి నందు గురువారం కొత్తకోలని, మిలట్రీ కొలని ఏరియా నందుముగ్గు బ్లీచింగ్‌తో శానిటేషన్ చేయించటం జరిగినది. సదరు కార్యక్రమం నందు సర్పంచ్ మరియు పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ కొమరగిరిపట్నం, పంచాయితీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది హాజరు కావటం జరిగినది.

# పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి..

- అధికారులకు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశం
- తొండంగి, తుని, కోటనందూరు మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగు పరిచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తుని నియోజకవర్గానికి సంబంధించి తొండంగి, తుని, కోటనందూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏరియా ఆసుపత్రి, అన్నా క్యాంటిన్, సురక్షిత మంచినీరు ట్యాంకుల క్లోరినేషన్, అంగన్వాడీ, బీసీ సంక్షేమ వసతి గృహం, ఉద్యాన పంటలు, ఇరిగేషన్ కాలువల పనులు తదితరాలను పరిశీలించారు.

**తొండంగి మండలంలో..**తొలుత తొండంగి మండలం ఏవీ.నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శృంగవృక్షం గ్రామంలోని తొండంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యా, ఏపీఈడబ్ల్యూఐడీసీ, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నాడు- నేడు పనులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, మరుగుదొడ్లు వంటివి పరిశీలించారు. పదోతరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా నేర్చుకుంటున్న పాఠ్యాంశ వివరాలను స్వయంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లడి తెలుసుకున్నారు.పాఠశాలవిద్యార్థుల ఆడుకునేందుకు విలుగా పాఠశాల మైదానాన్ని శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అనంతరం గొల్ల ముసలయ్య పేటలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపీసీ) జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించి, గ్రామంలో చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు తయారీ, ఎస్డబ్ల్యూపీసీ షెడ్ నిర్వహణ వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీపీవో కె.భారతి సౌజన్య, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ కొబ్బరి మొక్కను నాటారు. అనంతరం తుని పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు. ప్రసూతి విభాగం, అత్యవసర విభాగం, స్త్రీ, పురుష వార్డులు, లాబరేటరీ, అవుట్ పేషెంట్ వివరాలు, ఫార్మసి, పీడియాట్రిక్, ఏఆర్టీ సెంటర్, ట్రామా కేర్, ఆసుపత్రిలో స్లేబ్ లీకేజ్, వార్డుల్లో మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో స్వయంగా మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవలు, భోజన సదుపాయం, పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో శానిటేషన్ ఇనస్పేక్టర్, ఇతర అధికారులపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. తుని రాజా గ్రౌండ్స్ వద్ద ఉన్న అన్న క్యాంటిన్ పనులను పరిశీలించారు. నిర్దేశించిన సమయం లోపు క్యాంటిన్ పనులు పూర్తి చేయాలన్నారు.

**తుని మండలంలో..**క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తుని రేఖవానిపాలెంలోని సురక్షిత మంచినీరు ట్యాంకు వద్ద క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. తాగు నీరు కలుషితం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లా అంతటా క్లోరినేషన్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తుని రూరల్, మరువాడ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లను పరిశీలించి, గర్భిణీ, బాలింతలతో మాట్లాడారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడిలో ఉన్న పాలు, గుడ్ల నాణ్యతను పరిశీలించారు. స్లేబ్ లీకేజ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆవరణంలో ఐసీడీఎస్‌పీడీ కె.ప్రవీణ, అంగన్వాడీ టీచర్‌తో కలిసి జిల్లాకలెక్టర్ మొక్కను నాటారు. అక్కడినుంచి డి.పోలవరంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులు తాగు నీరుకు అవసరమైన ఆర్వో ప్లాంట్, మోటర్, డ్రైనేజీ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**కోటనందూరు మండలంలో..**కోటనందూరు మండలం బొద్దవరం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేస్తున్న కొబ్బరి మొక్కల ఉద్యాన రైతు పొలాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. ట్రామా అధికారులతో కలిసి పరిశీలించారు. కొబ్బరి మొక్కలు సాగు చేస్తున్న గోర్ని నారాయణమూర్తి, ఇతర రైతుతో మాట్లాడి పంట సాగు వివరాలను తెలుసుకున్నారు. ఉద్యాన పంటలు ద్వారా రైతులు పొందుతున్న లబ్ది, ఈ ప్రాంతంలో ఇంకా రైతులకు ఎటువంటి ఉద్యాన పంటలు పండించడానికి అవకాశం ఉంది, అందుబాటులో ఉన్న ఎరువులు, నేల స్వభావం, అంతర పంటలు, సేంద్రీయ ఎరువుల వినియోగం వంటి అంశాలపై అధికారులు, రైతులతో మాట్లాడారు. కోటనందూరు కామినేడి వారి గ్రోయన్‌ను..ఇరిగేషన్ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తుతో వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని గ్రామ, మున్సిపల్ వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల విస్తృతంగా చేపట్టడంతో పాటు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగు పరిచేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

కోటనందూరులోని ఇరిగేషన్ శాఖకు సంబంధించి మూడు గ్రోయన్ల తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం రూ.6.4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మూడు గ్రోయన్ల మరమ్మతుల పనులుత్వరలోనేప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్షాన్మోహన్తెలిపారు.ఈపర్యటనలోజిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా.కె.స్వప్న, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఏపీఐఐసీ జెడ్ఎం ఎ.రమణారెడ్డి, ఏలేరు కెనాల్ పెద్దాపురం డివిజనల్ ఈఈ శేషగిరిరావు, తుని కమిషనర్ ఎ.వెంకటరావు, తొండంగి మండలం ప్రత్యేక అధికారి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ వెంకటరాజు,బీసీసంక్షేమఅధికారిఎం.లల్లి,తొండంగి,తుని, కోటనందూరు తహసీల్దార్లు,వైద్యఆరోగ్యం,విద్య,ఆర్డబ్ల్యూఎస్,ఇతరశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

**పిఠాపురం పురపాలక సంఘం**

**బహిరంగ వేలం నోటీసు**

పిఠాపురం పురపాలక సంఘములో తేదీ : 01-08-2024న ఈ క్రింది చూపిన విధముగా బహిరంగ వేలములు నిర్వహించబడుచున్నవి.

| ప.నెం. | వివరము | వేలం నిర్వహించు సమయము | ధరావత్తు | సాల్వెన్సీ |
|---|---|---|---|---|
| 1. | పట్టణములోని ఇందిరానగర్ మరియు రధాలపేటలోని వివిధ ప్రాంతాలలో ఉన్న కొబ్బరిచెట్ల ఫలసాయం అనుభవించుటకు | తేదీ : 01-08-2024న గురువారం ఉదయం 11.00 లకు | 20,000/- 10,000/- | 1,00,000/- 50,000/- |

కావున ఆసక్తి గలవారు పై చూపిన బహిరంగ వేలం కార్యక్రమములో పాల్గొనగలరు. మిగతా విషయములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనగలరు.

సం./- నామ కనకారావు
కమిషనరు,
పిఠాపురం పురపాలక సంఘం

## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

**– రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సుధాసాగర్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలోని కోలానీలలో వరదనీరు చేరడంతో రామ చంద్రపురం ఆర్.డి.ఓ. కె.సుధాసాగర్, ఎం.ఆర్.ఓ. పీరా రవీంద్రానాద్, సర్పంచ్ బేబీ సతీష్, వి.ఆర్. ఓ.డి.కృష్ణసాయిలు పర్యటించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో సిహెచ్ రవిబాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని చట్టి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం చింతూరు మండల ఎంపీడీవో సిహెచ్ రవిబాబు, పంచాయితీ కార్యదర్శి నారెడ్ల రఘుబాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు. వర్షాలు కారణంగా వరదలు వచ్చి పోవడంతో వ్యాధులు వ్యాప్తి చెందకుండా మరియు దోమల వలన విజృంభించే జ్వరాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలో భాగంగా వీధులను శుభ్రపరిచారు. నీరు నిలవలు ఉండే చోట మరియు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం ఎంపీడీవో సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ వరదల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అటానమస్ పొందిన 48 కాలేజీల ఎన్.ఓ.సి. పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

**– యునివర్సిటీ నిధులను యునివర్సిటీ అభివృద్ధికే కేటాయించాలి**

**– ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**కాకినాడ,మేజర్న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ కాకినాడ పరిధిలో ఇచ్చినటువంటి అటానమస్ హోదా ఇవ్వడానికి యూనివర్సిటీ ఇచ్చేటువంటి ఎన్ఓసి పై సమగ్రమైన విచారణ సిట్టింగ్ జడ్జితో చేయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ గేటు వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూరాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఒకటైనటువంటిజవహర్‌లాల్‌నెహ్రూ యూనివర్సిటీనిపేరు ప్రతిష్టలను దిగజార్చే విధంగా యూనివర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి కళాశాలకు అటానమస్ హోదా ఇచ్చేందుకు అవసరమైనటువంటి ఎన్ఓసి యూనివర్సిటీ ఇచ్చిన దాంట్లో గత ఐదు సంవత్సరాల కాలంలో అత్యధిక కళాశాలకు ఎన్.ఓ.సి. లు ఇవ్వడం జరిగిందని, ఈ ఎన్.ఓ.సి. లు ఇచ్చేటప్పుడు యూనివర్సిటీ అధికారులు ఆయా కళాశాలలో యూజీసీ నిబంధనలు మరియు ఏఐటిఇసి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో చూసి ఎన్ఓసి ఇవ్వాలి కానీ అధికారులు రాజకీయ, ఆర్థిక పలోభాలకు లోబడి ఎన్ఓసి ఇచ్చినట్లుగా కోర్టులో కేసు వేయడం జరిగింది. దీనిపైన సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని విచారణ చేసి ఎన్వోసీలు ఇచ్చిన కళాశాలలో నిబంధనకు లోబడి ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారా, లేదా అనేది మరియు కళాశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి ల్యాబ్ సౌకర్యాలు, లైబ్రరీ సౌకర్యాలు ఇతర అన్ని సౌకర్యాలు మీద సమగ్రమైన విచారణ చేయాలని విచారణలో ఎవరైతే నిబంధన పాటించిన కళాశాలకు ఎన్వోసీలు ఇచ్చారో వాళ్ల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగాడిమాండ్‌చేస్తున్నాము. అదేవిధంగా యూనివర్సిటీ అభివృద్ధికి యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులు కట్టిన ఫీజులను యూనివర్సిటీ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని అలాకాకుండా ప్రభుత్వాలకు అప్పులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వానికి యూనివర్సిటీ నిధులు ఇచ్చిన అప్పులు తక్షణమే యూనివర్సిటీ అభివృద్ధికి మాత్రమేఉపయోగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యా బుద్ధిలు నేర్పటువంటి ప్రముఖ యూనివర్సిటీలో అబ్కరి శాఖ ప్రయోగశాలను ఏర్పాటు చేయడం దుర్మార్గమని అన్నారు.నీతులు చెప్పేటువంటి అబ్కారీ శాఖ, ఎక్సేంజ్ శాఖ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన సదస్సులు పెట్టేటటువంటి శాఖలే విద్యార్థులు ఉండేటువంటి చోట మద్యం పరిశోధన కేంద్రాన్ని ఏ విధంగా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే యూనివర్సిటీలో ఉన్నటువంటి అబ్కారీ శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను తక్షణమే తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి మణికంఠ, జిల్లా నగర నాయకులు సంజాయి,రాజేష్, జయరామ్, సిద్దు, వెంకటేశ్, ఆదర్శ కార్తిక్, విపిన్ కుమార్, హేమ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చన్నాయుడును సత్కరించిన శ్రీనివాసరావు

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అమరావతి వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధకశాఖ మంత్రి కింజారపు అచ్చన్నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అయినవిల్లి విగ్నేశ్వర స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి, దుశ్శాలువతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంద రాజేష్, ఉందుర్తి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు వివాదంపై సోదరుల మధ్య ఘర్షణ

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలీ గ్రామంలో సోదరులు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకొనగా ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం ర్యాలీ గ్రామానికి చెందిన పువ్వుల సత్యనారాయణ, పువ్వుల రామకృష్ణ సోదరులు. తన అన్న అయిన పువ్వుల రామకృష్ణ గురువారం ఉదయం ఫిర్యాది అయిన పువ్వుల సత్యనారాయణను తిడుతూ ఉండగా, సదరు ఫిర్యాది ఎందుకు తిడుతున్నావు అని అడగ్గా పువ్వుల రామకృష్ణ తన తమ్ముడిని గుణపంతో పొడవడానికి ప్రయత్నం చేశాడు. అంతట చెయ్యి అడ్డుపెట్టుకొనగా గుణపం తగిలి చేతికి రక్తపు గాయమైనది. ఆ తర్వాత తన వదిన సూర్యవతి ఇటుకతో తలపై కొట్టగా, తన అన్న కుమారుడు వెంకటేష్ కర్రతో కొట్టగా తలపై మరియు చెవి కింద రక్తం గాయమైనది. తన తండ్రి సూర్యనారాయణ సోదరుడు సత్యనారాయణ, సోదరుడు కుమారుడు వెంకటేష్ తనపై దాడి చేసినట్లు కొత్తపేట ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బాధితుడు పువ్వుల సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సి.జి .ఆర్ .ఎఫ్ /ఎ .పి .ఇ .పి .డి .సి యల్ ఆధ్వర్యంలో రంపచోడవరం రూరల్ సబ్ డివిజన్ కార్యాలయములో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యుత్ వినియోగం, తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించి విద్యుత్ సమస్యలు తలెత్తినపుడు సత్వర పరిష్కారం కొరకు 1912 ఫోన్ ద్వారా తెలియజేయమని చెప్పడం జరిగినది. అనంతరం డివిజన్ కార్యాలయం నందు వినియోగదారల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం అడ్డతీగల, నెల్లిపాక నుండి వచ్చిన వినియోగదారుల నుండి అర్జీలను స్వీకరించడం జరిగినది. ఈ సమావేశమును సీజిఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ డా:బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు వి.జనార్ధనరావు మరియు స్వతంత్ర సభ్యులు డా: రాయసం సురేంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నీకల్, పి.ఉషారాణి నిర్వహించగా రంపచోడవరం డివిజన్ సిబ్బంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, బి.దివాకర్ రావు, వై.మల్లిఖార్జున రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో కదలిక

**– సూర్య కథనానికి స్పందన**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్ శాఖ అలసత్వంపై మెర్లపాలెం గ్రామ రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సూర్య దిన పత్రికలో గురువారం వచ్చిన వార్తకు స్పందన లభించింది. సమగ్ర భూ సర్వే వివరాలు నమోదు చేయడంలో కదలిక వచ్చింది. జిల్లా రిజిస్టర్ శ్రీనివాస్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు 2.0 సాఫ్ట్‌వేర్‌లో మెర్లపాలెం గ్రామ రెవెన్యూ భూముల వివరాలతోపాటు మరో 19 గ్రామాల వివరాలు నమోదు చేయడంలో సాంకేతిక సమస్య ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే కోనసీమ జిల్లాలో 140 గ్రామాలకు చెందిన సమగ్ర భూ సర్వే వివరాలను కార్డు 2.0 సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మెర్లపాలెం గ్రామ రెవెన్యూ భూమి వివరాలతోపాటు మిగిలిన 19 గ్రామాలకు చెందిన వివరాలను రెండు మూడు రోజుల్లో రిజిస్ట్రేషన్ శాఖకు నూతనంగా ప్రవేశపెట్టిన కార్డ్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూ యజమానులకు క్రయవిక్రయాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**– పిఠాపురంలో ఎన్ఐఇఎల్ఐటి ఏర్పాటుకు వినతి**

**– సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రధాన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పార్లమెంటు సమావేశాల్లో భాగంగా ఢిల్లీ పర్యటనలో ఉన్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గురువారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఆయన కాకినాడ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి, కేంద్ర విద్యా సంస్థలు ఏర్పాటుపై చర్చించారు. అలాగే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజవర్గంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)ని ఏర్పాటు చేయాలని కోరగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## వరద బాధితులకు భోజన ఏర్పాట్లు

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల పల్లెపాలెం పునరావస కేంద్రం వద్ద గురువారం వరద బాధితులకు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదకు నీట మునిగిన కుటుంబాలకు ప్రతిరోజు 20 లీటర్ల మంచినీరు టిన్నులను పంపించడంతో పాటు ఉదయం టిఫిన్, పాలు, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అధికారులు అల్లవరం ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎంపీ డీవో కృష్ణమోహన్ పర్వేక్షిస్తున్నారని గ్రామ సర్పంచ్ విజ యలక్ష్మి అన్నారు.

వరద ప్రాంతాలలో ముగ్గు బ్లీచింగ్ జల్లించి పారి శుధ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రత్యేక శానిటేషన్ చేయటం జరుగుతుందని, ఈ పనులను డిఎల్‌పిఓ బొజ్జిరాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, వీఆర్వో గెద్దాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఉన్నత పాఠశాలలో విద్యార్థులుకు కిట్లు పంపిణీ

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మున్సిపాలిటీ ఒకటో వార్డు కొత్తూరులో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు హైస్కూలు విద్యార్థులకు బ్యాగులు, షూస్, యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాయుడు శ్రీనివాస్ అధ్యక్షున కొత్తూరు ఒకటో వార్డు సీనియర్ నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, వార్డ్ కౌన్సిలర్ పైడిమల్ల సత్తిబాబు చేతులు మీదగా విద్యా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గరికిపాటి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యవస్థలో కూటమి ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత ఇస్తుందని దానికి ఈ కార్యక్రమంలో ద్వారా నాంది ప్రారంభమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో చదువుకునే విద్యార్థినీవిద్యార్థులకు అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదువులో ప్రోత్సహించే విధంగా అద్భుతమైన కార్యక్రమం చేపట్టబోతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాలలో ఉండే ఉపాధ్యాయులందరూ తమ పాఠశాల పరిధిలో ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తూ విద్యార్థులను విద్యలో ప్రోత్సాహించాలని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ను ఉపాధ్యాయులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న, మంగరాజు, వెంకటరావు, సూర్య ప్రకాష్, నాగవేణి, ఎస్.ఎల్. రెడ్డి, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు వైట్ల రామకృష్ణ, గజ్జల చినరాజు, రిమ్మలపూడి రమేష్, మేడిశెట్టి నాగరాజు మరియు విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వహించుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవు

**– ఆర్జెడి చిన్మయ దేవి**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి ఐసిడిఎస్ సెక్టర్ పరిధిలోని ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. చిన్మయ దేవి హెచ్చరించారు. గురువారం రాజవొమ్మంగి ఐసీడీస్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. అంగన్వాడి సిబ్బందిపై తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేశారు. సూపర్వైజర్లు 25 అంగన్వాడి , సీడీపీఓ 20 అంగన్వాడి సెంటర్లుతనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మెనూ వివరాలు, బాలింతలకు అందించే ఫీడింగ్ వివరాలు నమోదు చేయాలన్నారు. నమోదులో తేడాలు ఉంటే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.ప్రతి అంగన్వాడి సెంటరు ఉదయం 8. 30 నుండి సాయంత్రం4.30 వరకు పనివేళల్లో తెలిసి ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ పరిధిలో 6 జిల్లాల్లోని 13వేల 636 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయన్నారు. మండలంలో అసంపూర్తిగా నిర్మించిన భవనాలపై దృష్టి సారిస్తామని అన్నారు. జీసీపీ వర్తించాలంటే ఆడపిల్ల డిగ్రీ పూర్తి చేసి ప్రతి ఏడాది ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ సమర్పించాలని, అంగన్వాడీ కార్యకర్త, సూపర్వైజర్, సిడిపిఓ ద్వారా రికార్డు పంపినట్లయితే అమ్మాయికి అప్పటికి పెళ్లి కాకుండా ఉంటే జీసీపీ వర్తిస్తుందన్నారు. ఉమెన్స్ ఎన్ఫోర్స్మెంట్, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా ఎదుర్కోవాలి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆర్జెడి తెలిపారు. అలానే గురుకుల, ఆశ్రమ పాఠశాలలో గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ ద్వారా అవేర్నెస్ కల్పిస్తున్నామన్నారు. ఇదివరకటి కంటే ఇప్పుడు శిశు మరణాలు తగ్గినట్లు ఆమె తెలిపారు. సిడిపిఓ దేవమణి, సూపర్వైజర్లు ఉన్నారు.

## తక్కువ ధరలలో నిత్యావసర వస్తువులు విక్టరీ బజార్ వద్ద ప్రత్యేక కౌంటర్

**– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూం ఆదేశాలతో ఏర్పాటు**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కందిపప్పు, బియ్యం తక్కువ ధరలలో లభించేలా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏర్పాటు చేసారు. దీనికి సంభందించి జగ్గంపేటలో టిడిపి నేత, ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్తకొండబాబుకు చెందిన కాంప్లెక్స్‌లో గల విక్టరీ బజార్ వద్ద ప్రత్యేక కౌంటర్ను టిడిపి నేతలు ప్రారంభించారు. జగ్గంపేట పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో విక్టరీ బజారులో కౌంటర్ వద్ద కిలో కందిపప్పు కేవలం 160 రూపాయిలకు, బియ్యం 49 సోనామసూరి డిబిటి రకం విక్రయిస్తున్నట్లు సివిల్ సప్లైయిస్ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విక్టరీ బజారులో మిగిలిన వస్తువులు కొనుగోలు చేసినట్లే వీటిని తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవచ్చని, టిడిపి నేతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకుప్రారంభించారు.జగ్గంపేట పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో విక్టరీ బజారులో కౌంటర్ వద్ద కిలో కందిపప్పు కేవలం 160 రూపాయిలకు, బియ్యం 49 సోనామసూరి డిబిటి రకం విక్రయిస్తున్నట్లు సివిల్ సప్లైయిస్ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విక్టరీ బజారులో మిగిలిన వస్తువులు కొనుగోలు చేసినట్లే వీటిని తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవచ్చని, టిడిపి నేతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు ఎన్నికల ముందు తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు ఇస్తామని హామి ఇచ్చిందని అందులో భాగంగా ప్రస్తుతానికి కందిపప్పు, బియ్యం ఇస్తన్నట్లు త్వరలో మరిన్ని నిత్యావసర వస్తువులు అందిస్తామని టిడిపి నేతల వివరించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి బద్రం, జీను మణిబాబు, ఎస్ వివిస్ అప్పలరాజు, పాండురంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ జి.ఎం. కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయింపుపై ఎంపీ హర్షం

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించడంపై కాకినాడ ఎంపీ తంగళ్ళ ఉదయ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అయినా ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో అమరావతి అభివృద్ధి, పోలవరం కాలువ సంపూర్ణంగా పూర్తి చేయడానికి భారీగా నిధులు కేటాయింపు జరిగినట్లు తెలిపారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు విడుదల చేయడం కూటమి ప్రభుత్వం విజయమన్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి రాజధాని లేక అర్థం పర్థం లేని మూడు రాజధానుల పేరుతో ప్రజలను అయోమయంలో నెట్టేశారన్నారు.వైసీపీ పాలనలో ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవకపోవడంతో నిధులు కేటాయింపు జరగలేదన్నారు.దీంతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జనసేన, టిడిపి, బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడ్డాక కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్లు నిధులు విడుదల చేయడం కూటమి ప్రభుత్వం పని తీరుకు నిదర్శమని వివరించారు. దేశంలోనే 25 లక్షల ఎక్కార్ల పంట భూములకు సాగునీరు అందించే జీవనాడి పోలవరమని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అలాగే రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పిఠాపురం నియోజవర్గంలో పలు పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ ఉదయ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పి.గన్నవరం, మేజర్న్యూస్ :** కోనసీమ జిల్లా ఎస్.పి. బి.కృష్ణారావు గురువారం సాయంత్రం ఆకస్మికంగా పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి శాంతిభద్రతల పర్యవేక్షణ, శాంతిభద్రతల విషయంలో ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని, నిరంతరం నిఘా గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని, అలాగే ట్రాఫిక్ పై ఆంక్షలు, మద్యం సేవించి, మరియు ట్రిబుల్ రైడింగ్ ,మైనర్‌లకు వాహనములము ఇచ్చిన ,హెల్మెట్ ధరించకపోయినా చర్యలు తప్పవని ఎస్.పి. తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ బి.శివ కృష్ణ పాల్గొన్నారు.

## యానం మద్యంతో వ్యక్తి అరెస్ట్

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** యానం మద్యం తరలిస్తుండగా రావులపాలెంకు చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో ఆత్రేయపురం సెంటర్లో బొబ్బరలంక ఆర్ అండ్ బి రోడ్డుపై తనిఖీలు చేయుచుండగా రావులపాలెంనకు చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి సుమారు రెండు వేల రూపాయలు విలువ గల యానం మద్యం బాటిల్లు ప్లాస్టిక్ బియ్యపు సంచిలో వుంచి తరలిస్తుండగా అతని వద్ద నుండి స్వాధీనపరచుకొన్నట్లు తెలిపారు. నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపినారు.

## పీహెచ్‌సిలను తనిఖీ చేసిన ఏడిఎంఅండ్ హెచ్ఓ శిరీష

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి, జడ్డంగి పీహెచ్ సి లను అడిషనల్ డిఎంహెచ్ఓ శిరీష గురువారం తనిఖీ చేశారు. పిహెచ్సిలో రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వార్డ్ లో ఉన్న తల్లి బిడ్డలను పరిశీలించి వైద్యం అందుతున్న తీరు బిడ్డకు పాలు సరి పడుతున్నాయా లేదా అని తల్లిని అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్ష నిర్వహించే గది, యంత్రం పనితీరు పరిశీలించారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ పరిధిలో సిబ్బంది కొరత ఉందని జడ్డంగి లో అంబులెన్స్ సెన్సార్ పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం అంబులెన్సులు సక్రమంగా పని చేస్తున్నట్లు మండలంలో ఉన్న 104 విలీన మండలాలకు వైద్య సేవల నిమిత్తం తలలించినట్లు శిరీష తెలిపారు. ప్రస్తుతం మందులు కొరత లేదని అన్ని పీహెచ్సీలో మందులు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలి

## మల్లేశ్వరం అంగన్వాడిలో బేటి పడావో బేటి బచావో

– ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ బాల సరస్వతి

**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో జూలై 25 వ తేదీ గురువారం స్థానిక అంగన్వాడీ కేంద్రం నందు బేటి పడావో బేటి బచావో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టార్ సూపర్వైజర్ బాల సరస్వతి, ప్రథమ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి స్వాతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సభకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆడపిల్లలకు చదువు ఎంత ముఖ్యమో తెలియజేశారు. పిల్లల తల్లులకు ముఖ్యంగా వివాహ వయస్సు రాకుండా పిల్లలకు వివాహం చేయరాదని చేస్తే వచ్చే సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది వై లక్ష్మీకాంతం, వీ. కరుణకుమారి, డి. విజయ కుమారి, హెల్పర్స్, కిషోర్ బాలికలు, విద్యార్థిని విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాపవరం అంగన్వాడీలో భేటీ బచావో బేటి పడావో

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి ప్రాజెక్టు పరిధిలోని కాపవరం గ్రామంలో జూలై 25వ తేదీ గురువారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా బాలికల అక్రమ రవాణా మరియు బాలల హక్కుల గురించి పిల్లల పెంచడంలో తల్లి ప్రముఖ పాత్ర పోషించాలని స్కూల్ టీచర్ చెప్పారు. కచ్చితంగా ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని చదువుకున్నప్పుడే భవితరాల భవిష్యత్తు బాగుంటుందని స్కూల్ టీచర్ చెప్పారు సిడిపిఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి మరియు బాల్యవాహల గురించి చెప్పడం జరిగింది. స్థానిక ఏఎన్ఎం మరియు ఎమ్మెల్ హెచ్ పి మరియు సెక్టార్ సూపర్వైజర్ శ్రీనివాస్ సిడిపిఓ ఏం శ్రీలక్ష్మి సూపర్వైజర్ లక్ష్మి ఏఎన్ఎం సందీప్ ఎం ఎల్ హెచ్ పి స్థానిక అంగన్వాడీ టీచర్స్ మరియు సహాయకురాలు గర్భవతులు బాలింతలు తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం రావాలి

– విజయవంతంగా 'బంగారు వరలక్ష్మీ కానుక'

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మహిళా భక్తుల్లో హైందవ చైతన్యాన్ని తీసుకు రావడం కోసం 'బంగారు వరలక్ష్మి కానుక' కార్యక్రమాన్ని చేపట్టామని, కులమతాలకు అతీతంగా మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. రంపచోడవరంలో గురువారం నిర్వహించిన బంగారు వరలక్ష్మి కానుక– 2 లక్కీ డ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి గీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్కీ డ్రా ను మాజీ ఎంపీ కొత్తపల్లి గీతతో కలిసి ప్రారంభించి, విజేతలను ప్రకటించారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో సుమారు 1,800 మంది శ్రీమూర్తులు బంగారు వరలక్ష్మి కానుక –2 పేర్లు నమోదు చేసుకుకోగా, లక్కీ డ్రా లో 40 మంది విజేతలుగా నిలిచారు. గెలు పొందిన ఒక్కొక్కరికి 7,500 రూపాయలు విలువ చేసే ఒక గ్రామ బంగారు వరలక్ష్మి డాలర్ ను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా పంపిణి చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యాన్ని తీసుకురావడం కోసం బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

కులమతాలకు అతీతంగా మహిళలందరూ తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ రామసేన ట్రస్ట్ ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక, ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యం బాగోలేనివారికి, ఆపదలో ఉన్న ఎంతోమందికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించామన్నారు. హిందూ సాంస్కృతి సంప్రదాయాలను, పరిరక్షణ, సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం మాజీ ఎంపీ కొత్తపల్లి గీత మాట్లాడుతూ విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సేవలను ప్రశంసించారు. ప్రతీ ఒక్కరికి సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. రాజకీయాలు అనేవి ఎలక్షన్స్ వరకు మాత్రమేనని, ఆ తర్వాత అందరూ సమానమేనన్నారు. కంబాల శ్రీనివాసు సహకారంతో మౌలిక సదుపాయలైన తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్దలు దాసరి తమ్మన్న దొర, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, రంపచోడవరం హిందూ బంధువులు నల్లమిల్లి వెంకట రామారెడ్డి, పింజర్ల వీరభద్రరావు, అద్దంకి వెంకటేశ్వర రావు, ముక్క శ్రీనివాస రావు, శ్రీనివాసరావు, బాలనాగు, వీరభద్ర గుప్తా, మాటూరి పావని, రాజ్యలక్ష్మి, భాను శ్రీ, కిషోర్, భద్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యతని హుస్సేన్ పురం గ్రామ తెలుగుదేశం నాయకులు చల్లా బుజ్జి పేర్కొన్నారు.స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లా సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలతో కలిసి గురువారం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలసిపోయే విస్తరాకు ప్లేట్స్, మట్టిపాత్రలు, పేపరు, క్లాతబ్యాగ్స్, స్టీల్ప్లేట్లు వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాలన్నారు.

## ఎపికి నిధుల కేటాయింపుపై ఎన్‌డిఎ ప్రభుత్వానికి కృతజ్ఞతలు- జల్దాని

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** టిడిపి, జనసేన, బిజెపి కూట మిలో గల ఎన్‌డిఎ ప్రభుత్వానికి అత్యధిక మెజార్టిని ప్రజలు అందిం చారని, గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటా యించడం పట్ల, సంతోషం వ్యక్తం చేసినట్లు జి.రాగం పేట గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల ఎంతో అభినందనీయమని, అలాగే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.అలాగే పెద్దా పునం నియోజకవర్గ ఎమ్మెల్యేనిమ్మకాయలచినరాజప్ప నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేపట్టండి - ఎంపిడిఓ ఉషారాణి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా గ్రామాలలో స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా గురువారం మండలంలోని ఆర్.బి.పట్నం గ్రామంలో సర్పంచ్ చీకట్ల లక్ష్మీతో కలసి జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఎంపిడిఓ ఉషారాణి పరిశీలించారు. గ్రామాలలో ఉన్న రహదారులు, నీళ్ళ ట్యాంక్‌లు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా స్కూల్స్‌ను ప్రభుత్వ కార్యాలయాలను ఆమె పరిశీలించారు. దీనిలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మన్యం ప్రసన్న, పెనుమర్తి దొరబాబు, సురేష్, కల్తూరి శ్రీనివాస్, నల్లల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ ఫణికుమార్, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మిడ్డే మీల్స్, ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఎంపిడిఓ పరిశీలించారు.

## పెద్దాపురం పట్టణంలో స్వచ్ఛత వారోత్సవాలు




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ఫ్లెక్స్ బ్యానర్లు, మరియు రెడ్యూస్ రీసైకిల్డ్ రీయూజ్ (ఆర్ఆర్ఆర్) నిషేధంపై అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ ప్రాంతంలో ఒక కి.మీ. విస్తీర్ణంలో ప్రధాన రహదారి వెంట ఫ్లెక్సీ రహిత రోడ్డుగా మార్పు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, మెప్మా సిబ్బంది, మహిళలు,శానిటరీ సిబ్బంది, పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో జాయింట్ కలెక్టర్ పర్యటన

**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరంలో గోదావరి వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి ముంపు బాధితుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని స్థానిక అధికారులు అన్ని విధాలుగా సహాయక చర్యలు చేపడతారని తెలిపారు. అదేవిధంగా మండలంలోని జి.పెదపూడి లంక నుండి గోదావరి గట్టు వరకు ట్రాక్టర్ పై నుంచి వరద ప్రభావాన్ని పరిశీలించారు. సందర్భంగా అక్కడి ప్రజలకు అందిస్తున్న గోదావరి వరద సహాయక చర్యలు గురించి స్థానిక అధికారులను ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సత్యనారాయణ, కేశవర్ధన్ రెడ్డి, ఎంపీపీ గనిశేట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్త ప్రమాణస్వీకారం

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** మండల కేంద్రం కరపలో 105 సంవత్సరాల పైగా ఆధ్యాత్మిక చరిత్ర గలిగిన శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని చాగంటి కుటుంబీకులు నిర్మించి భూములు కూడా రాసిచ్చారు. ప్రస్తుతం ఈ ఆలయాన్ని ఆ వంశానికి చెందిన రిటైర్డ్ విఆర్ఓ చాగంటి వెంకటరావు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తగా వెంకటరావును నియమిస్తూ దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం దేవాదాయశాఖ కాకినాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వడ్డీ పనింద్ర కుమార్ వెంకట రావుతో ఆలయంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఆ శాఖ కార్య నిర్వహణ అధికారులు ఎం.మురళీ వీరభద్రరావు, డి.శ్రీనివాసరావు, వడ్డాది సత్తిబాబు, కే.తిరుమల రవితేజ పాల్గొని ఆ శాఖ నిబంధనల ప్రకారం ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ ఆలయానికి విలువైన ఆస్తులు రాసిచ్చి సొంత ఖర్చులతోనే వారు ఆలయాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. భక్తుల సౌకర్యం కోసం ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని వెంకటరావు హామీ ఇచ్చారు. వారి వారసుడు, కొవ్వూరు వీఆర్ఓ చాగంటి వరుణ్ ప్రసాద వితరణ చేశారు. గ్రామ పెద్దలు చాగంటి సూరిబాబు, అనిశెట్టి నారాయణ ప్రసాద్, నక్కా భద్రం, భోగిరెడ్డి గంగాధర్, కొండబాబు, దేవు వెంకన్నలు ధర్మకర్తను ఘనంగా సత్కరించారు.

## మురుకు కాలువలో పూడికతీత పనులు

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పుల్లేటికుర్రు శివారు కొల్లిపారిపేట వద్ద ఉన్న మురుకు కాలవలో పేరుకుపోయిన పూడికతీత, చెత్తాచెదారాన్ని శ్రీ వ్యాఘేశ్వర ఐక్య రైత సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రొక్లేన్ సాయంతో తొలగించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు. ఎంపీడీఓ వి.సరోవర్‌లు అనుమతితో మాజీ ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ సహకారంతో మురుకు కాలవను శుభ్రం చేశామని సంఘ నాయకులు తెలిపారు. అలాగ మురుకు కాలవపై శిథిలమైన వంతెనను తొలగించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొప్పిశెట్టి ఆనంద వెంకట ప్రసాద్, ఉపాధ్యక్షులు అయ్యగారి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అడబాల రాజమోహన్, కొల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కౌశికలోకి ఒరిగిన విద్యుత స్థంబాలు

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు, వరదలకు పొంగిపొర్లుతున్న కౌశిక గట్టుల పక్కనే ఉన్న విద్యుత్ స్థంబాలు కౌశికల్లోకి గురువారం ఒరిగిపోయాయి. మాచవరం పంచాయతీ పరిధి స్ట్రీల ఆస్పత్రి సమీపంలో కౌశిక గట్టు వర్షపు నీటికి, వరదల పూర్తిగా నానిపోవడంతో మూడు విద్యుత్ స్థంబాలు నీటిలో పడిపోయాయి. అలాగే మండలంలోని తొండవరం. వాకలగరువు, చిరతపూడి, గంగలకుర్రు అగ్రహారం, మొసలపల్లి, పుల్లేటికుర్రు, కె.పెదపూడి గ్రామాల్లో పది విద్యుత్ స్థంబాలు భారీ వర్షాలకు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ కె.మోహన్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో విద్యుత్ సరపరాను పునరుద్ధరించారు.

## ఆదిత్యలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (2024–2025) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్స్ లర్ డా. ఎన్. సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జె.ఎన్.టి.యు.కే ఇంచార్జ్ ఉప కులపతి డా. కె.వి.ఎస్.జి. మురళి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్లర్ డా.ఎం. శ్రీనివాస రెడ్డి, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆదిరెడ్డి రమేష్, టెక్నికల్ హెడ్ సి.ఈ.ఓ బాబ్జి నీలం పాల్గొన్నారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశం ముఖ్య ఉద్దేశం మీ చిన్నారుల బంగారు భవిష్యత్ కు మీరు కన్న కలల సాకారానికి ఆదిత్య పై ఉంచిన గురుతర బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించుటకు మీరు మరియు మేము అనుసరించాల్సిన విధివిధానాలను గురించి చర్చించుట గురించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్లర్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు.డా.సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలుపుతూ విద్యార్థిగా ప్రతి ఒక్కరు నిర్దిష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని విద్యార్థుల లక్ష్య సాధనకు ఆదిత్య పరిపూర్ణమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఆదిత్యలో చేరిన ప్రతీ ఒక్కరికి మీ లక్ష్యం మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగం అయితే బిటెక్ పట్టాతో పాటు మంచి వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగ నియామక పత్రం అందిస్తాం... లేదా మీ లక్ష్యం అత్యున్నత యూనివర్సిటీలో ఉన్నత చదువు అందుకు తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కొలువులు సాధించడం కష్టతరమైన నేటి రోజుల్లో సైతం 2636 కొలువులు సాధించడం ఆదిత్య ఘనతకు నిదర్శనం అని అన్నారు. డా. రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు తప్పని సరిగా యూనిఫామ్‌తో కళాశాలకు హాజరు కావాలని,74 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలి కళాశాల క్రమశిక్షణకు భంగం కలగకుండా నడుచుకోవాలని సూచించారు. డా. మురళి కృష్ణ మాట్లాడుతూ వింటే భారతం వినాలి .. తింటే గారెలు తినాలి చదివితే ఆదిత్య లోనే చదవాలి అన్నంతగా విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆలోచన ఉంది అని అందుకు ఆదిత్య యాజమాన్యం కృషి అత్యద్భుతం అని అన్నారు. మురళీకృష్ణ ప్రసంగం ఆద్యంతం ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూనవరం ఆసుపత్రిలో అందుబాటులో ఆపరేషన్

– ఆపరేషన్ విజయవంతం

**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గురువారం నాడు ఇక్కడి స్పెషలిస్టు వైద్యులు ఓ గర్భిణీ మహిళకు విజయవంతంగా సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గోదావరి వరదలు రావడంతో ముందస్తుగా నే ఈ ప్రాంతంలోని గర్భిణీలను కోతులగుట్ట సీ హెచ్ సీకి తరలించారు. ఈ క్రమంలో కూనవరం ఉదయభాస్కర్ కాలనీకి చెందిన బర్ల శ్రావణి అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో వైద్యులు ఆమెకు సిజేరియన్ చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. భద్రాచలంగానీ చింతూరు, రంపచోడవరం ఆసుపత్రులకు పంపించాలన్నా చుట్టు రహదారులపై వరద మీరు ఉండడంతో ఇబ్బంది ఏర్పండింది. దీంతో కూనవరం సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ మహేష్ బాబు , ఈమెకు ఇక్కడే సిజేరియన్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు.ఆయన నేతృత్వంలో కూనవరం గైనకాలజిస్టు డా.పి.శ్వేత, రంపచోడవరం ఎనస్థీషియా వైద్యాధికారులు డా.పద్మావతి సీనియర్ వైద్యులు డా.టీవీ శేషిరెడ్డి లు సిజేరియన్ ఆపరేషన్ ను నిర్వహించారు. సిజేరియన్ ఆపరేషన్ విజయవంతంగా జరిగిందని, తల్లి, మగబిడ్డ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.మహేశ్ బాబు తెలిపారు. కూనవరం ప్రభుత్వ ఆసుపత్రులో మొదటిగా నిర్వహించిన ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఆనందం వ్యక్తం చేసారు. వరదల సమయంలో గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్, డీసీహెచ్ఎస్ స్పెషలిస్టు డాక్టర్ లను పంపిండంతో ఈ ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది. ఇప్పటి వరకు భద్రాచలం, చింతూరు, రంపచోడవరం ఏరియా ఆసుపత్రులలో మాత్రమే సీజేరియన్ ఆపరేషన్ లు జరిగేవి. ఇకపై కూనవరం సీ హెచ్ సీలో కూడా అందుబాటులోకి రాడంతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరగనుంది. ఈ ఆపరేషన్‌లో హెడ్ నర్స్ బి.బొజ్జి, స్టాఫ్ నర్స్ కె.పలీనా, వై.అనసూర్య, సిబ్బంది సుబ్బయ్య, జీవన్ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం

**అల్లవరం, మేజర్ న్యూస్ :** కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 సంవత్సరాల గడిచిన సందర్భంగా జిల్లా యువమోర్చా అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్ ఆదేశాలతో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అమరులైన జవానులకు నివాళులు అర్పించి, మాజీ సైనికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు, యాళ్ల దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, అయ్యాజీ వేమ, మిగిలిన నాయకులతో కలిపి, కలవపువ్వు సెంటర్ నుండి, బస్టాండ్ వరకు విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొని, అనంతరం మాజీ సైనికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, కన్వీనర్ కె.వి.వి. సాయిరాం, జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు చట్రాతి వెంకట రాంబాబు, జిల్లా సెక్రెటరీ గోడవర్తి రామచంద్రరావు, కో కన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, మండపేట నియోజకవర్గం నాలుగు మండలాల అధ్యక్షులు, వివిధ మార్చాలా నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీజేవైఎం నాయకులు బుద్ధవరపు రాజు, పాలికి రమణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నాళం ఫణి ప్రకాష్, వెచ్చ దుర్గ ప్రసాద్, రమణ, పార్టీ నాయకుల సహకారంతో విజయవంతం చేశారు.

## బివిసి ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవం

అల్లవరం, మేజర్ న్యూస్ : బివిసి ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం ఘనంగా విద్యార్థులు మరియు వారితల్లిదండ్రుల సమక్షంలో డిటెక్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా చెన్నై నుండి విచ్చేసిన హెగ్జావేర్ టెక్నాలజీస్ రిక్రూటర్ తన ప్రసంగంలో విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ లతో చదివిన తరువాత ఇంజనీరింగ్ మరియు ఇతర రంగాలలో కూడా రాణించాలన్నారు.

కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ బోనం కనకయ్య మాట్లాడుతూ కళాశాల లోని ప్రతి విద్యార్థి కనీసం 75 శాతం హాజరైతేనే పై తరగతులకు ప్రమోట్ అవుతారు అన్నారు. కళాశాల చైర్మన్ బోనం కృష్ణ సతీష్ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేసారు.

కళాశాల ప్రిన్స్ పాల్ డా.చంద్రమౌళి విఎస్ఎ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డా.ఎ.ప్రవీణ్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థుల ప్రోగ్రెస్ ను తల్లిదండ్రులకు ఎప్పటికపుడు తెలియచేస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ లను సభకు పరిచయం చేసి, సత్కరించారు.ఈసభలో బోనంకార్తీక్, వివిధ శాఖాధిపతులు, ఆర్&డి డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అధ్యాపక, అధ్యాపకేతరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వందన సమర్పణ, జాతీయ గీతాలాపననతో సభ ముగిసింది.